# ప్రాంతీయ మరియు సహకార కేంద్రం
# దక్షిణ ప్రాంతం

(జాతీయ ఔషధ మొక్కల సంస్థ
ఆయుష్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము)



*Berberis wightiana*



*Coscinium fenestratum*

## కేరళ అటవీ పరిశోధనా సంస్థ

( కేరళ రాష్ట్ర విజ్ఞాన, సాంకేతిక మరియు పర్యావరణ మండలి)
పీచి 680 653, కేరళ రాష్ట్రం, ఇండియా


సిడా అల్నిఫోలియా

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సుమారు 80 శాతం మంది జనాభా వారి ఆరోగ్యం కోసం సంప్రదాయ వైద్య విధానాలపై ఆధారపడుతున్నారు; అలాగే ప్రపంచంలో 25 శాతం పైగా ఔషధాలను మొక్కలు మరియు వాటి ఉత్పత్తుల నుండి తయారు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఔషధ మొక్కలకు గిరాకి పెరగటంతో, వీటిని అధిక మొత్తంలో వన్య ప్రాంతాల నుండి సేకరిస్తున్నారు. ఫలితంగా ఔషధ మొక్కల సంఖ్య గణనీయంగా పడిపోవటంతో సహజ ఔషధాల స్థానంలో కల్తీ ఔషధాలు తయారుచేస్తున్నారు. సరైన మొక్కల ఎంపిక, నాణ్యతా నియంత్రణ, పరిశోధన మరియు అభివృద్ధి లేకపోవడం వల్ల భారతదేశంలో తయారవుతున్న సంప్రదాయ ఔషధాలకు సరియైన ప్రామాణికాలు లేవు.

ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం నవంబర్ 2000 సంవత్సరంలో జాతీయ ఔషధ మొక్కల సంస్థ (National Medicinal Plants Board: ఎన్.ఎమ్.పి.బి)ను స్థాపించింది. ఈ సంస్థ భారతదేశంలో ఔషధ మొక్కల పెంపకంపై అవగాహన పెంపొందిస్తూ వాటి రక్షణ మరియు అభివృద్ధికి తోడ్పడుతోంది. ఇందుకోసం వివిధ మంత్రిత్వశాఖలు/విభాగాలు/సంస్థల మధ్య సమర్థవంతమైన సమన్వయం కోసం తగిన యంత్రాంగాలను నిర్వర్తించడం మరియు దేశ ఔషధరంగ వృద్ధి కొరకు వివిధ పద్ధతులు మరియు కార్యక్రమాలు అమలు చేయడం వంటివి సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం.

ఔషధ మొక్కలకు పెరుగుతున్న గిరాకీని దృష్టిలో ఉంచుకొని, ఎన్.ఎమ్.పి.బి. సంస్థ కొనుగోలుపరంగా అవసరమైన మందు మొక్కలను మరియు అరుదైన ఔషధ మొక్కల సాగును ప్రోత్సహిస్తూ వాటి సహజ ఆవాసాలను పరిరక్షిస్తోంది. అంతేకాకుండా ఈ సంస్థ ఔషధ మొక్కలపై పరిశోధనకు మరియు అభివృద్ధికి సహాయం చేస్తూ, వివిధ కార్యక్రమాలు నిర్వహించడం మరియు శిక్షణ ఇవ్వటం ద్వారా ఈ ఔషధ రంగంపై అవగాహన పెంపొందించడం, సులభమైన వ్యవసాయ మరియు సేకరణ పద్ధతులను అవలంబించడం, ఔషధాల వినియోగ భద్రత మరియు సామర్థ్యం, అదేవిధంగా నాణ్యమైన ముడి ఔషధాల కోసం ప్రత్యేక పద్ధతులను అవలంబించడంలో తోడ్పడుతుంది.


సరాక అశోక

## ఎన్ఎమ్పిబి - ప్రాంతీయ కేంద్రాలు

జాతీయ ఔషధ మొక్కల సంస్థ కార్యక్రమాల సమన్వయం కోసం దేశంలోని వివిధ ప్రదేశాలలో ప్రాంతీయ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. దక్షిణ భారతదేశంలోని కేరళ అటవీ పరిశోధన సంస్థ (KFRI), పీచి గ్రామం నందు ప్రాంతీయ మరియు సహకార కేంద్రం (దక్షిణ ప్రాంతం) ఏర్పాటు చేయటం జరిగింది.



సలాషియ అగస్త్రైమలాన

## ఎన్ఎమ్పిబి - ప్రాంతీయ కేంద్రం కార్యాచరణ (దక్షిణ ప్రాంతం)

దక్షిణ ప్రాంతంలో ఉన్న ఔషధ మొక్కల అనుబంధ సంస్థల అన్ని లావాదేవీలకు ప్రధాన కేంద్రంగా వ్యవహరిస్తోంది. ఇందులో, కేరళ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ,తమిళనాడు మరియు కేంద్రపాలిత ప్రాంతాలైన లక్షద్వీప్, పాండిచ్చేరి మరియు అండమాన్ & నికోబార్ దీవులు ఉన్నాయి.

## ఎన్ఎమ్పిబి - ప్రాంతీయ కేంద్రం లక్ష్యాలు

- ఎన్.ఎమ్.పి.బి సంస్థ నిర్వహించే అన్ని కార్యకలాపాలకు సహాయ సహకారాలు అందించడం.
- దక్షిణ భారత దేశంలోని ఔషధ మొక్కల రంగానికి సంబంధించిన అన్ని సంస్థలతో సంప్రదించడం మరియు సంస్థ నిర్వహించు అన్ని కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం.
- నాణ్యమైన నారు మొక్కల(క్వాలిటీ ప్లాంటింగ్ మెటీరియల్ : QPMs)ను ఉత్పత్తి చేయడంలోనూ, మొక్కల సాగు, పరిరక్షణ, దిగుబడి, ఉత్పత్తులను ముడి ఔషధాలుగా మార్చడం మరియు అదనపు ఉపయోగాలు, నిల్వ,క్రయవిక్రయాలు మరియు నాణ్యతా నియంత్రణ మొదలుగువాటిలో వాటాదారులకు తగిన నిర్వహణ మరియు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయటం.
- ఔషధ మొక్కల రంగంపై సదస్సులు మరియు సమావేశాలు నిర్వహించడం, అవగాహన కల్పించడం, శిక్షణ ఇవ్వటం, వీటి కొరకు సాంకేతిక మరియు ఆర్థిక సహకారాలు అందించడం.



డైసోజైలాన్ మలబారికమ్

- వ్యవసాయ రంగంలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి వాణిజ్యపరంగా గిరాకీ ఉన్న ఔషధమొక్కలను పెంచటం మరియు అంతరించిపోతున్న ఔషధ మొక్కల జాతులను రక్షించడం.
- ఆయా ప్రాంతాల్లో పండించే ప్రత్యేక పంటల కోసం నాణ్యమైన విత్తనాలను మరియు నారును సరఫరా చేయటం.
- ఉత్పత్తి చేసిన ఔషధాలకు మార్కెటింగ్ సులభతరం చేయటం.
- ఎన్.ఎమ్.పి.బి చేత గుర్తించబడిన ప్రధాన ప్రాంతాల్లో వివిధ సంస్థల ద్వారా పరిశోధన మరియు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం.
- ఎన్.ఎమ్.పి.బి సమర్థవంతంగా పూర్తి చేసిన ప్రాజెక్ట్స్/కార్యక్రమాలు అన్నింటిని సేకరించి, వాటి గురించి విజయగాథలుగా ప్రచారం చేయడం.

## కేరళ అటవీ పరిశోధనా సంస్థ (KFRI)

కేరళ అటవీ పరిశోధనా సంస్థ 1975 వ సంవత్సరంలో కేరళ ప్రభుత్వంచే స్థాపించబడింది. గత 40 సంవత్సరాలుగా ఈ సంస్థ ఉష్ణమండల అడవులు మరియు జీవ వైవిధ్య పరిరక్షణకు వివిధ రంగాలలో పరిశోధనలు నిర్వహిస్తూ ప్రపంచంలోని ఉష్ణమండల అరణ్య పరిశోధన సంస్థలలో ప్రముఖస్థానంలో ఉంది. ఈ సంస్థ అడవులకి సంబంధించిన పరిశోధనలపై నిర్ణయం తీసుకోవడంతో పాటు సహజ వనరుల పరిరక్షణ, వినియోగం మరియు వాటి నిర్వహణకు వైజ్ఞానిక మద్ధతునిస్తుంది. కేరళ అటవీ పరిశోధనా సంస్థ వివిధ జాతీయ మరియు అంతర్జాతీయ పర్యావరణ సంస్థల కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా వ్యవహరిస్తోంది. ఈ సంస్థ 2002 సంవత్సరంలో ఏర్పాటు చేయబడిన కేరళ రాష్ట్ర విజ్ఞాన, సాంకేతిక మరియు పర్యావరణ మండలి (Kerala State Council for Science, Technology and Environment: KSCSTE)లో భాగంగా పని చేస్తోంది.



### చిరునామా (CONTACT)


**ది ప్రాజెక్ట్ రీజినల్ డైరెక్టర్**
ఎన్.ఎమ్.పి.బి ప్రాంతీయ మరియు సహాకార కేంద్రం (దక్షిణ ప్రాంతం)
కేరళ అటవీ పరిశోధనా సంస్థ
పీచి - 680 653, త్రిశూర్ జిల్లా, కేరళ, ఇండియా
ఫోన్: +91 487 2690100
+91 9447618335
ఇ-మెయిల్: rcfcsoutheren@gmail.com
వెబ్ సైట్: www.rcfcsouthern.org

**The Project Regional Director**
NMPB Regional-cum-Facilitation Centre (Southern Region)
Kerala Forest Research Institute
Peechi 680653, Thrissur Distict, Kerala, India
Phone: +91 487 2690100
+91 9447618335
E-mail: rcfcsouthern@gmail.com
Website: www.rccfcsouthern.org

డా. యు. ఎం. చంద్రశేఖర
ఫోన్: +91 493 1220218
+91 9446330407
ఇ-మెయిల్: umchandra@rediffmail.com

డా. పి. సుజనపాల్
ఫోన్: +91 487 2690218
+91 9447851737
ఇ-మెయిల్: sujanapalp@gmail.com



**Kerala Forest Research Institute**
(An Institution of Kerala State Council for Science, Technology & Environment)
Peechi 680 653, Thrissur, Kerala
Phone: +91-487-2690100
Fax: +91-487-2690111
Website: www.kfri.res.in

**National Medicinal Plants Board**
Ministry of AYUSH, Govt. of India
Indian Red Cross Society (IRCS)
Annexe Building, 1st & 2nd floor
1 Red Cross Road, New Delhi 110001
Phone: +91 11-23721840
Website: www.nmpb.nic.in